క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పీసీపల్లి: మండలంలోని గుంటుపల్లిలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఆర్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొనే కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్, నాయకులు హాజరుకావాలని కోరారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

పామూరు: మండలంలోని పడమటి కట్టకింద పల్లె ప్రభుత్వ ప్రాథమికోన్నతపాఠశాలలో శుక్రవారం ఉదయం 9 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు తెలిపారు. వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు కట్టావారిపాలెంలో వైద్య శిబిరం

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలం కట్టావారిపాలెంలోని మాగుంట సుబ్బరామిరెడ్డి డిగ్రీ కాలేజీలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురువారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

నేడు అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

కందుకూరు: స్థానిక జనార్దన్ కాలనీలో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ భవనాన్ని గురువారం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. అనంతరం ఒకటి, రెండు వార్డులకు చెందిన ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తామన్నా చెప్పారు. ఆయా ప్రాంతాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేటి నుంచి రాయితీ శనగ విత్తనాల పంపిణీ

కందుకూరు రూరల్: మండలంలోని రబీ 2023–2024 సీజన్‌కు శనగ పంట సాగు చేసే రైతులకు శుక్రవారం నుంచి ఆర్‌బీకేల వద్ద పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయాధికారి వి.రాము తెలిపారు. అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలో శనగ పంట సాగు చేసే రైతులు గ్రామ వ్యవసాయాధికారి దగ్గర ఆధార్, పాస్ పుస్తకం, మొబైల్ ఫోన్ నంబర్ తీసుకొని వెళ్లిన నమోదు చేసుకోవాలన్నారు. మండలానికి తెల్ల శనగలు కాక్–2 2965 క్వింటాళ్లు, జేజీ–11 11 క్వింటాళ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. శనగ సాగు చేసే రైతులు ఈ రాయితీ శనగలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, లక్ష్మీ దంపతులు గురువారం కనిగిరిలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని 14వ వార్డు కౌన్సిలర్ దేవకి సత్యావతి పెద్ద కుమారుడు దేవకి సురేష్ వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. పాతూరులోని బుర్రి వారి వివాహ వేడుకల్లో, నాలీ వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ వేడుకల్లో, కొత్తురులోని తమ్మినేని వారి వివాహ వేడుకల్లో, ఉస్తుంవారిపల్లిలో తదితరగ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బుర్రా పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

నీరు–భూ సంరక్షణపై అవగాహన

హనుమంతునిపాడు: నీరు–భూసరంక్షణ కార్యక్రమంపై గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి సిబ్బంది, ఎఫ్ఏలకు, టీఏలు, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కె.లలిత, ఏఓ క్రిష్టారావు మాట్లాడుతూ వర్షం నీరు వృథా కాకుండా నీరు, భూసంరక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కందకాల తవ్వకాలు, చెక్‌డ్యాంల ఏర్పాటు, రాతికత్తువలు, ఇంకుడు గుంతలు, ఊర కుంటల అభివృద్ధి వంటి పనులు చేపట్టాలన్నారు. వర్షం నీరు వృథా కుండా భూమిలో ఇంకేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం నారాయణ, ఏఓ క్రిష్టారావు, సిబ్బంది మధురెడ్డి, కొండారెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

600 మందికి వైద్య పరీక్షలు

ఉలవపాడు: మండల పరిధిలోని బద్దిపూడిలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కూనం వెంకటసుబ్బారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఒంగోలు వెంకటరమణ వైద్యశాల చెందిన వైద్యులు సీతారామయ్య, చంద్రశేఖర్, సుబ్రమణ్యేశ్వరి, సుధాకర్, రామారావులు వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 600 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందచేశారు. గ్రామ సర్పంచ్ కూనం అనీల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు కూనం రాఘవరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



శిబిరంలో మందులు అందజేస్తున్న సర్పంచ్

వైఎస్సార్ సీపీ హయాంలోనే బడుగుల అభ్యున్నతి

- సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలి
- 8న కనిగిరిలో సామాజిక సాధికార బస్సు యాత్ర
- ఎమ్మెల్యే బుర్రా మధు సూదన్ యాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్



సమావేశంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు సింహ భాగం అవకాశాలు దక్కాయని ఎమ్మెల్యే, ఎస్టీ రంగా వర్శిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో గురువారం చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన వైఎస్సార్ సీపీ సామాజిక, సాధికార బస్సు యాత్ర విజయవంతంపై పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలను ఆర్థిక, సామాజిక, సాంఘిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనన్నారు. గ్రామ పంచాయతీల మొదలు శాసనసభ, మండలి వరకు నిర్దేశించిన లక్ష్యాలను మించి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు అత్యధిక ప్రాధాన్యతను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కల్పించినట్లు వివరించారు. ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం 99 శాతం మ్యానిఫెస్టోలోని పథకాలను అమలు చేయగా, అందులో లబ్ధిదారులు జనాభాలో 60 శాతంకు పైగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలేనని వివరించారు. చేసిన అభివృద్ధిని, సంక్షేమ ఫలాలను ప్రజలకు చెప్పే గొప్ప కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ బస్సు యాత్ర ద్వార చేపట్టినట్లు తెలిపారు. నవంబర్ 8న కనిగిరికి వైఎస్సార్ సీపీ సామాజిక, సాధికార బస్సు యాత్ర చేరనున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ శ్రేణులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు అత్యధిక సంఖ్యలో పాల్గొని కనిగిరిలో జరిగే బస్సు యాత్ర, బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, గంగసాని హుస్సేన్, రామన తిరుపతిరెడ్డి, సీహెచ్ సాల్మన్ రాజు, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, శ్రీ రాం సతీష్, పార్టీ మండల అధ్యక్షులు సంగు సుబ్బారెడ్డి, యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, భువన గిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, నాగూర్ యాదవ్, కాకర్ల వెంకటేశ్వర్లు, సిరుప గోవర్ధన్‌రెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం



ఉచిత మందులు పంపిణీ చేస్తున్న సత్యన్నారాయణరెడ్డి, ప్రసాద్‌రెడ్డి



బింగినపల్లిలో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్ యాదవ్

కనిగిరి రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరమని ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్ యాదవ్ అన్నారు. గురువారం కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని 11వ సచివాలయ పరిధిలోని ఐ కిడ్స్ స్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్ని సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించడం గొప్ప శుభ పరిణామమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో పేదలందరికీ వైద్యం అందాలనే దృఢ సంకల్పంతో ప్రవేశ పెట్టారని తెలిపారు. మహానేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని రూపకల్పన చేసి ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తే నేడు ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు అడుగులు ముందుకు వేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలంతా ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రం వారు ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహారం స్టాల్స్‌ను పరిశీలించారు. ప్రజలకు వైద్యసేవలు నిర్వహించిన అనంతరం ఉచిత మందులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావు, కమిషనర్ డీవీఎస్.నారాయణరావు, కౌన్సిలర్లు సతీష్, కో ఆప్షన్ సభ్యులు చింతం శ్రీనివాసులు, డాక్టర్లు ప్రియార్శానంద, చైతన్య, వెంకటఫణి, సూపర్‌వైజర్ రజియాబీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుమతి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సంగు సబ్బారెడ్డి, పిచ్చిరెడ్డి, గురవయ్య, కిషోర్ భారతి, మున్సిపల్, సచివాలయ హెల్త్ సిబ్బంది, హెల్త్ సెక్రటరీలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం బృహత్తర కార్యక్రమమని పీడీసీసీబీ చైర్మన్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని చిన ఇర్లపాడులో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వీరిద్దరు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష తో పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, సర్పంచ్ ముద్దా బాబు, స్థానిక నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, రవీంద్రారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, వి.రాజశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలుత ఎంపీపీ తంతులూరి ప్రకాశం వైద్య శిబిరాన్ని పరిశీలించి ఉచిత మందులు పంపిణీ చేశారు.

పేదల పక్షపాతి సీఎం వైఎస్ జగన్

సింగరాయకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మండలంలో 10 వేల మందికి పైగా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేశారని, ప్రతిపక్షాలు ఇదేమీ పట్టించుకోకుండా సీఎం వైఎస్ జగన్‌ను దూషిస్తున్నారని మండిపడ్డారు. గురువారం బింగినపల్లి పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో వరికూటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు తన పాలనలో లక్ష కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. చంద్రబాబు చేసిన నేరానికి కోర్టు శిక్ష విధిస్తే ఏదో అన్యాయం జరిగినట్లు టీడీపీతోపాటు ఇతర ప్రతిపక్షాలు ఆందోళనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌ను రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. డాక్టర్ చైతన్యకృష్ణ మాట్లాడుతూ వైద్య శిబిరంలో 702 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామన్నారు. వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, సర్పంచ్ జెట్టి విజయలక్ష్మి, ఎంపీడీఓ షేక్ జమీవుల్లా, డీటీ తన్నీరు వెంకటేశ్వరరావు, డాక్టర్ వంశీధర్, డాక్టర్ ధీరేందర్ కుమార్, జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, సయ్యద్ మసూద్ ఆలీ, షేక్ అక్బర్ భాషా, పాకనాటి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండపి మండలం గోగినేనివారి పాలెం సచివాలయం వద్ద వైద్య శిబిరంలో 325మందికి వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ ప్రియాంక తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు గోగినేని వెంకటేశ్వర్లు, చింతల వెంకటేశ్వర్లు, చింతల సుబ్బారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరు(జరుగుమల్లి): టంగుటూరు మండల పరిధిలోని కందులూరు గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వరికూటి అశోక్‌బాబు ప్రారంభించారు. కార్పొరేట్ తరహా వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, డాక్టర్ బాలాజి నాయక్, గ్రామ సర్పంచి పసుమర్తి ఈశ్వరమ్మ, సచివాలయ సెక్రటరీ శ్యామ సుందర్, సీనియర్ నాయకులు ఉప్పలపాటి రామరాజు, మన్నెం వెంకయ్య, ఉప్పలపాటి సత్యన్నారయణరాజు, రామిసెట్టి దాశయ్య, ఆనంద్, వికలాంగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేశ్ పసుమర్తి, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణులకు కార్పొరేట్ స్థాయి వైద్యం

జరుగుమల్లి: మండలంలోని వర్ధినేనివారిపాలెం సచివాలయ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామ చంద్రరావు, ఎస్ఎస్ కండ్రిక సర్పంచి బొట్లగుంట మాల్యాద్రి, గాలి శ్రీనివాసరావు ప్రారంభించారు. పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించారు. డాక్టర్ సీహెచ్ సరస్వతి, నాగరాజు ప్రజలకు వైద్య సేవలు అందించారు. పలువురు వృద్ధులకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈఓపీఆర్డీ ఎం.అంజలీదేవి, యల్లావుల శ్రీనివాసులరెడ్డి, సచివాలయ సెక్రటరీ పోకూరి అశోక్‌కుమార్, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



కందులూరులో మందులు పంపిణీ చేస్తున్న అశోక్‌బాబు



వర్ధినేనివారిపాలెంలో కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న జేసీఎస్ కన్వీనర్

బాణసంచా దుకాణాల దరఖాస్తు గడువు నేటితో పూర్తి

సింగరాయకొండ: మండలంలో దీపావళి టపాసుల దుకాణాల ఏర్పాటుకు సంబంధించి దరఖాస్తు గడువు శుక్రవారంతో ముగుస్తుందని తహసీల్దార్ సీహెచ్ ఉష గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. దుకాణాలు ఏర్పాటు చేయాలనుకునేవారు గ్రామ సచివాలయం, మీ సేవా కేంద్రాల్లో ఒంగోలు ఆర్డీఓకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

గుడ్లూరు: మండలంలోని మొండివారిపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి గురువారం భూమిపూజ చేశారు. రామాయపట్నం పోర్టు నిర్మాణంలో భాగంగా ఇళ్లు కోల్పోయిన మొండివారిపాలెం గ్రామస్తులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద తెట్టు–రామాపట్నం గ్రామాల మధ్య గృహ నిర్మాణాలకు భూమిని కేటాయించారు. అందులో వేగంగా గృహనిర్మాణాల పనులు జరుగుతుండగా అక్కడే వారికి రామాలయ నిర్మాణానికి స్థలం కేటాయించారు. దీనిలో వారు నిర్మించుకుంటున్న ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఆలయ నిర్మాణ డ్రాయింగ్‌ను పరిశీలించి సూచనలు చేశారు. కాలనీలో గృహాలు నిర్మించుకుంటున్న ప్రజలకు అవసరమైన అన్న రకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఇప్పటికే తాగునీరు, విద్యుత్, రోడ్లు సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. రామాయపట్నం పోర్టుకు భూములిచ్చిన రెండు గ్రామాల ప్రజలు రుణం తీర్చుకోలేనిదన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.

శుద్ధ జలకేంద్రానికి శంకుస్థాపన



శుద్ధజల కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ మరియమ్మ

పీసీపల్లి: స్థానిక వైఎస్సార్ భవన్ వద్ద శుద్ధ జల కేంద్రానికి సర్పంచ్ మరియమ్మ గురువారం శంకుస్థాపన చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు మాదిరెడ్డి కొండారెడ్డి చొరవతో ఈ శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. మాదిరెడ్డి కొండారెడ్డి గతంలో గ్రంతాలయానికి, వైఎస్సార్ భవన్‌కు ఏర్పాటుకు ఎంతో కృషి చేశారు. కార్యక్రమంలో దేవండ్ల కృష్ణ, వెలిది సాంబయ్య, నూకతోటి గోపి, శ్రీను ఉన్నారు.

మహిళల ఆర్థిక బలోపేతమే లక్ష్యం



మాట్లాడుతున్న ఏపీఎం రజనీకుమారి

పామూరు: మహిళలు ఆర్థిక బలోపేతమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని వైఎస్సార్ కేపీ ఏపీఎం రజనీకుమారి అన్నారు. స్థానిక వైఎస్సార్ కేపీ కార్యాలయంలో గురువారం మండలంలోని వీఓఏలకు, ఏబీలకు పీయం ఈజీపి పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏపీయం మాట్లాడుతూ సీఐఎఫ్ పథకాల ద్వారా మహిళలకు జీవనోపాధులు అభివృద్ధి చేసుకునేందుకు ఈ పథకం కింద గేదెలు, స్త్రీనిధి, ఉన్నతితో పాటు వైఎస్సార్ బడుగు వికాసం పథకంకింద కారు, పిండిమిల్లులు, ఇస్తర్ల యూనిట్ మంజూరు చేస్తామన్నారు. యూనిట్ విలువ రూ.2 లక్షలకు పైబడితే 35 శాతం రాయితీ ఉంటుందన్నారు. సీసీలు భాస్కర్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, దానియేలు, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

పీసీపల్లి: మహిళలు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ ఆర్ శ్రీనివాసులరెడ్డి కోరారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు జగనన్న తోడు, పీఎంజీపీ, పీఎస్‌ఆర్ఎంఈ, పథకాల ద్వారా లబ్ధి పొందాలని కోరారు. ఏరియా కో ఆర్డినేటర్ కె.కళ్యాణ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మహిళా అభ్యున్నతికి అందజేసే పథకాలు సద్వినియోగం చేసుకొని మహిళా సాధికారికతకు కృషి చేయాలన్నారు. సర్పంచ్ మరియమ్మ, ఏపీఎం జి సత్యానంద, ఎంఎస్ ప్రెసిడెంట్ మరియమ్మ, డి.సుబ్రహ్మణ్యం, స్త్రీనిధి మేనేజర్ సంపత్, సీసీలు పాల్గొన్నారు.

ఆర్బీకేల్లో ఈ–క్రాప్ జాబితాల ప్రదర్శన



ఈ -క్రాప్ జాబితాలు ప్రదర్శిస్తున్న సిబ్బంది

పామూరు: ఖరీఫ్‌లో సాగు చేసిన పంట పంటల వివరాలను ఈ కర్షక్ యాప్‌లో నమోదుచేయగా.. ఆ రైతుల వివరాలను గురువారం ఆర్బీకేల వద్ద ప్రదర్శించినట్లు వ్యవసాయాధికారి కంచం రాధ తెలిపారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ఖరీఫ్‌లో రైతులు సాగుచేసిన పంటలను వీఏఏలు ఇ–కర్షక్ యాప్‌లో నమోదు చేశారని, వీటిని సామాజిక తనిఖీ నిమిత్తం ఈ నెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ఆర్బీకేల వద్ద ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. జాబితాల్లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత వీఏఏలకు లిఖితపూర్వకంగా నిర్దేశిత పత్రంలో పూర్తి చేసి ఇస్తే వారిని సరిచేసి 30వ తేదీన తుది జాబితాను ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు.

హనుమంతునిపాడు: మండల పరిధిలోని 4517 ఎకరాల్లో సాగు చేసిన ఖరీఫ్ పంటలను ఈ క్రాప్ బుక్ చేసినట్లు ఏఓ కేవీ రమణ తెలిపారు. అన్ని రైతు భరోసా కేంద్రాలో గురువారం నుంచి నుంచి 29వ తేదీ వరకు ఈ క్రాపు ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కోసం ప్రదర్శిస్తామన్నారు. ఈ క్రాప్ చేయించుకున్న రైతులు ఆర్‌బీకేల్లో జాబితాను సరిచూసుకోవాలన్నారు.

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని రైతులు ఈ–కర్షక్ యాప్‌లో నమోదుచేసిన పంటల, రైతుల వివరాలను గురువారం ఆయా ఆర్బీకేల వద్ద ప్రదర్శించినట్లు వ్యవసాయాధికారి కంచం రాధ తెలిపారు. వీఏఏలు ఈ–కర్షక్ యాప్‌లో నమోదు చేసిన వాటిపై సామాజిక తనిఖీనిమిత్తం 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ఆర్బీకేల వద్ద జాబితాలను అందుబాటుల్లో ఉంచనున్నట్లు పేర్కొన్నారు.

విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు



ఎరువులను సీజ్ చేస్తున్న అధికారులు

కనిగిరి రూరల్: మండలంలో ఒంగోలు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహించారు. కనిగిరిలో వెంకట సత్యనారాయణ ట్రేడింగ్ కంపెనీ కిరాణా దుకాణంలో విత్తన లైసెన్స్ లేకుండా మినుములు, బొబ్బర్లు విత్తనాలు రైతులకు విక్రయిస్తున్నారు. తనిఖీలో భాగంగా రూ.58000 విలువైన మూడు క్వింటాళ్ల మినుములు, 3.5 క్వింటాళ్ల బొబ్బర్లను సీజ్ చేశారు. సదరు దుకాణంపై 6ఏ కేసు నమోదు చేశారు. వాసవీ ఫర్టిలైజర్స్ అండ్ జనరల్ మర్చంట్స్, ఆర్ఆర్ ఏజెన్సీస్ ఎరువుల షాపుల్లో తనిఖీలు చేసి ఎంఆర్పీ కంటే అధిక ధరలకు అమ్ముతున్న యూరియా, డీఏపీ ఎరువులను గుర్తించారు. రూ.100459 విలువైన ఎరువులను సీజ్ చేసిన 6ఏ కేసు నమోదు చేశారు. దాడుల్లో వ్యవసాయాధికారి పి.జోత్స్నాదేవి, విజిలెన్స్ వ్యవసాయాధికారి బి.సంగమేశ్వరరెడ్డి, ఎస్సై కె.వెంగళరెడ్డి పాల్గొన్నారు.

పిచ్చాల మాలకొండారెడ్డికి నివాళి

పామూరు: మండలంలోని కంబాలదిన్నె గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పిచ్చాల మాలకొండారెడ్డి (76) అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 14న స్వగృహంలో మృతి చెందాడు. గురువారం ఆయన నివాసంలో నిర్వహించిన ఖర్మ, సంతాపసభలో పాల్గొన్న పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డిలతో పాటు పలువురు నాయకులు మాలకొండారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, నక్కా మాల్యాద్రి, ఇర్రి క్రిష్టారెడ్డి, ముడియాల అనంతరెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, పిచ్చాల తిరుపతిరెడ్డి, అంబటి మోహన్‌రెడ్డి పలువురు నివాళులర్పించారు.



మాలకొండారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పీడీసీసీ బ్యాంక్ చైర్మన్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్